## HEBRON MOTTO CARD SONG 2025

**పల్లవి : సర్వాధికారుడవైన యేసుప్రభువ**
**సమస్తము నూతనముగ – చేయుచున్నావు (2)**

1. పాపము వలన మాదు- పాడైన బ్రతుకులను (2)
   నీ రక్తము చేత - నూతన పరచితివి (2)
   నూతన పరచితివి.... || సర్వాధికారుడవైన ||
2. నీ మహిమను మాలో కోల్పోయితిమి (2)
   క్షమియించి తిరిగి పంపుము ప్రభువ (2)
   పంపుము ప్రభువ.... || సర్వాధికారుడవైన ||
3. చేయుము ప్రభువ మమ్ము - నూతనపాత్రలనుగ (2)
   నింపుము నీదు మహిమను మాయందు (2)
   మహిమను మాయందు.... || సర్వాధికారుడవైన ||
4. దావీదు సర్వము - కోల్పోయియుండగ (2)
   నీ శక్తినొంది తిరిగి - సంపాదించుకొనెను (2)
   రక్షించుకొనెను.... || సర్వాధికారుడవైన ||
5. మిడుతలు తినిన గతకాలపు పంటను (2)
   మరలమాకు దయచేయుము దేవా (2)
   దయచేయుము దేవా.... || సర్వాధికారుడవైన ||
6. అంతము వరకు మమ్ము నిందారహితముగ (2)
   నిలచియుండు సంఘముగ సంసిద్ధముజేయుము (2)
   హల్లెలూయ ఆమెన్.... || సర్వాధికారుడవైన ||

Lyrics: Bro. Solomon Raj (Hebron)